# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-4 5, డిసెంబరు, 2014

సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ, ప్రసిద్ధ దేవాలయాలు తదితర ప్రముఖ ప్రదేశాలను, ప్రభుత్వ ఉన్నత కార్యాలయాలకు భద్రతగా ఉంటున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు చొరవ చూపారు. ఎస్‌పిఎఫ్‌కు చెందిన అధికారులు త్రినాథ్, జంగయ్య, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు గురువారం రాత్రి ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించారు. దీనిపై తక్షణం స్పందించిన ముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం సచివాలయంలో డిజిపి అనురాగ్‌శర్మ, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఎస్‌పిఎఫ్ సిబ్బంది కోరుకున్నట్లుగానే వారిని డిజిపి కంట్రోల్‌లోకి తెచ్చే అవకాశాలు పరిశీలించాలని, ఇతర పోలీస్ విభాగాల మాదిరిగానే వారికి కూడా సదుపాయాలు, మాన్యువల్ ఉండే విధంగా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. తాము సమస్యలు వివరించగానే తక్షణం స్పందించిన ముఖ్యమంత్రికి ఎస్‌పిఎఫ్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో డిజిపి అనురాగ్ శర్మ పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ అంశంపై సమీక్ష జరిపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం